ఈసారైనా కలిసొచ్చేనా?

- ఆశాజనకంగా ఉన్న బాండ్ వరి
- దిగుబడి ఎక్కువ వస్తుందని రైతుల నమ్మకం

వాజేడు : బాండ్ వరి సాగు చేసిన రైతులు గత మూడేళ్లుగా నష్టాలను చవిచూస్తున్నారు. బాండ్ వరిని సైతం నల్లి వదలడం లేదు. ఒక ఏడాది కాక పోతే మరో ఏడాది కలిసి రాకపోతుదా అనే నమ్మకంతో రైతులు బాండ్ వరిని సాగు చేస్తూ వస్తునారు. ఇప్పటివరకైతే బాండ్ వరి పంట ఆశాజనకంగా ఉందని, గడచిన మూడేళ్లలో కన్నా ఈసారి పంట బాగుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు. వర్షాకాలం సాగు చేసిన వరి పంట దిగుబడులు భారీగా తగ్గడంతో రైతుల్లో వరి సాగుపై ఆసక్తి తగ్గింది. దీంతో ఆడ,మగ (బాండ్) వరిపంట వైపు మొగ్గు చూపారు. అందులో భాగంగానే మండలంలో బాండ్ వరిసాగు విస్తీర్ణం పెరిగింది. వాజేడు మండలంలో మూడు రకాల కంపెనీల బాండ్ సాగవుతుంది. సింజెంట 90 ఎకరాలు, బేయర్ 330 ఎకరాలు, కావేరి 55, శక్తి బాండ్ సుమారుగా 50 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. బాండ్ వరికి కంపెనీ నుంచి మద్దతు ధర ముందుగానే నిర్ణయించడంతో రైతులు ఆ వైపు మొగ్గు చూపారు. కాని మూడేళ్లలో రైతులకు భారీగా నష్టం వచ్చింది. ఈ ఏడాది దిగుబడులు బాగుంటే రైతులకు ఎంతో కొంత మేలు జరిగే అవకాశం ఉంది. పంట చేతికి వచ్చే సరికి దిగుబడులు కన పడకపోవడంతో కంపెనీ ద్వారా పెట్టిన పెట్టుబడులు పోను కొంతమేర నష్టం వస్తుంది. ఈసారి దిగుబడులు పెరిగి ఎంతో కొంత మిగులుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు.


బాండ్ వరి పంట


బేయర్ వరి పంట

ఇప్పటికైతే బాగుంది



బాండ్ వరి సాగు చే శాను. పంట పొట్ట దశలో ఉండి ఇప్పటికైతే బాగుంది. పంట చేతికి వస్తే కాని తెలి యదు. దిగుబడులు బాగా రావాలని కోరుకుంటున్నాం.

– బద్ది సత్యం, రైతు

బాలికలకు ఆత్మరక్షణ విద్య అవసరం

- వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్


వెంకటాపురం(కె): విద్యార్థులను అభినందిస్తున్న సీఐ కుమార్


కన్నాయిగూడెం: పతకాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

వెంకటాపురం(కె): బాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం, కరాటే నేర్చుకుంటే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చని స్థానిక సీఐ బండారి కుమార్ అన్నారు. మేడారంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మండలం నుంచి 89 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 56 మంది గోల్డ్‌మెడల్, 20 మంది సిల్వర్, 13 మంది బ్రాంజ్ మెడల్ సాధించి తమ ప్రతిభను చా టారు. ప్రతిభను కనపరిచిన విద్యార్థులను సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు కరాటే నేర్చుకుంటే తమను తాము రక్షించుకోవటంతో పాటు ఆత్మస్థైర్యంగా ఉంటారని అన్నారు. కరాటేను ప్రతి ఆడపిల్ల నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతి రావు, కరాటే మాస్టర్లు సూర్యనారాయణ; మనుమంతు, రామారావు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కేజీబీవీకి పతకాల పంట

కన్నాయిగూడెం: తాడ్వాయి మండలం మేడారంలో సూర్య షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 7వ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. మేడారంలోని కల్యాణ మండపంలో మార్చి 2న నిర్వహించగా కన్నాయిగూడెం మండలంలోని కే జీబీవీ విద్యార్థులు పోటీలో పాల్గొని విజయం సాధించారు. గోల్డ్‌మెడల్ 12 మంది విద్యార్థులను వరించగా సిల్వర్‌లో ఏడుగురికి, బ్రాంజ్ మెడల్ 8 మందికి లభించాయి. వారికి సూర్య కరాటే అకాడమీ యాజమాన్యం విజయ పతకాల పత్రాలను అందించారు

క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం : గొత్తికోయగూడెంలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు సోమవారం ఐటీడీఏ ఏఓ రాజ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ గిరిజనులకు అడవుల్లో కావాల్సిన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. తాగు, సాగు నీరు ఐటీడీఏ ద్వారా అందించాలని, విద్యుత్, రవాణా, విద్య, వైద్యం అందించి ఆదుకోవాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వాజేడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై ఉపాధి కూలీలకు మండల కౌన్సిలర్ మాధురి అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలను ఎలా ఉపయోగించు కోవాలి, పొదుపు చేయడం, బ్యాంకు నుంచి అందించే పథకాలను వినియోగించుకోవడం, సైబర్ క్రైమ్ నేరాలు జరిగితే 1930 నంబర్‌కు డయల్ చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు.

వినికిడిపై విద్యార్థులకు..

వాజేడు మండలంలోని జగన్నాథపురం సబ్ సెంటర్లో సోమవారం వాజేడు వైద్యాధికారి మధుకర్ విద్యార్థులకు వినికిడిపై అవగాహన కల్పించారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చెవులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. వినికిడి కోల్పోకుండా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలో వివరించారు. ఆయన వెంట సూపర్‌వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



ఏటూరునాగారం: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు అన్నారు. సోమవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులుగా పాత్ర పోషించి తోటి విద్యార్థులకు చదువును బోధించారు. హెచ్ఎంగా ఐశ్వర్యయ్య, కలెక్టర్‌గా శరణ్య, డీఈఓగా ఇమ్రాన్, ఆర్‌జేడీగా వెంకటసాయి, డిప్యూటీ ఈఓగా రాంచరణ్, ఎంఈఓగా రాజేష్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



వెంకటాపురం(ఎం): ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని తహసీల్దార్ గిరిబాబు పిలుపునిచ్చారు. మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలకు ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిళి నాగరాజు రూ.25వేల విలువచేసే ఆల్ ఇన్ వన్ డిజిటల్ ప్రొజెక్టర్‌ను ఉచితంగా అందించారు. కార్యక్రమానికి తహసీల్దార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. నిరుపేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాగరాజు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సర్వర్ అహ్మద్, సాంబయ్య, అంగన్‌వాడీ కార్యకర్త స్వరూప తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భక్తుల మాలధారణ



ఏటూరునాగారం : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప భక్తులు సోమవా రం మాలధారణ చేపట్టారు. ఏప్రిల్ 16న ఉదయం 11: 08 నిమిషాలకు అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన జరుగనుంది. ప్రతిష్ఠాపన పూర్తయ్యేంతవరకు అయ్యప్ప భక్తులందరూ అయ్యప్ప సేవలో ఉండనున్నారు. ఆరెపల్లిలోని హరిహరక్షేత్రంలో మాల ధారణ ధరించి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో దీక్షాపరులు నిమగ్నమయ్యే విధంగా దీక్ష బూనినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గౌరిశంకర్ తెలిపారు. కార్యక్రమంలో అల్లి శ్రీనివాస్, కోశాధికారి పర్వతాల లాలయ్య, గురుస్వాములు వసంత రమేష్, సత్యనారాయణ, బట్ట నరసింహారావు, మైనర్ రాజు, కార్తీక్, స్వామి, రంజిత్, సతీష్ పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

- పీహెచ్‌సీ వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్


వెంకటాపురం(ఎం : గొత్తికోయలతో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీకాంత్


వాజేడు: గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యులు

వెంకటాపురం(ఎం): అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గోత్తికోయలు వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న తొర్రిచింతలపాడు గొత్తికోయగూడేనికి ట్రాక్టర్‌లో వైద్యసిబ్బందితో కలిసి వెళ్లారు. గొత్తికోయగూడెంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి అందరిని పరీక్షించి 45 మంది నుంచి రక్తన మూనాలు సేకరించారు. గర్భిణులకు, చిన్న పిల్లలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ దోమల బెడద ఎక్కువగా ఉన్నందున దోమ తెరలు వాడాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను, ఏఎన్ఎంలను సంప్రదించాలని సూచించారు. గొత్తికోయలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ నవీన్, సీహెచ్ఓ దుర్గారావు, ఏఎన్ఎంలు అనురాధ, స్వప్న, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, ఇందిర, కవిత, సంపూర్ణ, శోభ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

వాజేడు : మండలంలోని పేరూరు ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పేరూరు వైద్యశాల పరిధిలో ఉన్న గర్భిణులను వైద్యశాలకు తీసుకొచ్చి రక్త, ఇతర పరీక్షలలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉ న్న వారికి ఇంజక్షన్ ఇచ్చారు. గర్భిణీగా ఉన్న సమయంలో తీసుకోవాల్సిన పోషక ఆహారం గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాల్ కృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ రమ, రమాదేవి, ఏఎన్ఎం శకుంతల, అశ్విని పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి


వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

వెంకటాపురం(కె) : వెంకటాపురం, వాజేడు మండలాల్లో బాండ్ మొక్కజొన్న సాగుచేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మకు సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్లు రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరుబాట పడతామని వినిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఆదివాసీ సంఘాల నాయకులు ఉయిక శంకర్, పూనెం సాయి, నర్సింహామూర్తి తదితరులు ఉన్నారు.

రాజకీయ కక్షతోనే సునీల్‌కుమార్ సస్పెన్షన్

మంగపేట : దళిత అధికారులపై ఏపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమళ్ల సుకుమార్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇందులో భాగంగానే డీజీ ర్యాంకు ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్‌పై తాజాగా కనీసం ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసిందని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై దళిత ప్రజా సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి దళిత ఐపీఎస్ అధికారులపై వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మిర్చికి క్వింటాకు రూ.25వేలు చెల్లించాలి

- రైతు సంఘం జిల్లా నాయకుడు సారయ్య


సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రైతులు, నాయకులు

ఏటూరునాగారం : రైతులు పండించిన మిర్చి క్వింటాకు రూ.25వేలు చెల్లించి కొనుగోలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రైతు సంఘం జిల్లా నాయకుడు వడ్కాపురం సారయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిన్నబోయినపల్లిలో మిర్చి కల్లాల వద్ద కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు సీజన్లుగా మిర్చి పంటను సాగు చేస్తున్నప్పటికీ కనీస మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చీడ పీడ, నల్లి తెగుళ్ల వంటి రోగాలు సోకి పంట దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోయారన్నారు. రూ.25 వేలు పలకాల్సిన మిర్చి రూ. 12వేలు, రూ.13వేలు ధర పలుకుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను కాపాడాలన్నారు. ఈనెల 6న వెంకటాపురం(కె) మండల కేంద్రంలో జిల్లా రైతు సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర,జిల్లా నాయకులు పోతినేని సుదర్శన్ రావు తుమ్మల వెంకట్ రెడ్డి , ఎంపీ గఫూర్ పాషా హాజరు కానునున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఎండీ.యాకూబ్, సంతోష్, ఖాసిం, అన్వర్, సురేందర్, సత్యనారాయణ, చిరంజీవి పాల్గొన్నారు.

భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించాలి



ములుగు రూరల్ : జిల్లాలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని నూతన విద్యావిధానం పేరుతో కార్పొరేట్ చేయడం కోసం చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో రవి, బాలు, భరత్, మధులత, రంజిత్,యుగేందర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


అచ్చయ్య(ఫైల్)

వాజేడు : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని తాళ్లగూడెం(తార్లగూడ) వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన మంచాల అచ్చయ్య(58) మృతి చెందాడు. బంధువులు తెలిపిన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అచ్చయ్య సొంత పని మీద బైక్‌పై ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో తాళ్లగూడెం వద్ద సంత బజారులో జాతీయ రహదారిపై తెలంగాణ వైపు నుంచి అటుగా వెళ్తున్న కంటైనర్ బలంగా ఢీకొట్టింది. దీంతో అచ్చయ్య తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తాళ్లగూడేనికి చెందిన ఒక వ్యక్తి అటుగా వస్తున్న సమయంలో అచ్చయ్య గుర్తించి అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. తాళ్లగూడెం పోలీస్‌స్టేషన్లో కూతురు సుమలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృత దేహానికి శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించారు. కంటైనర్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

టాటా మ్యాజిక్, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

కన్నాయిగూడెం: తుపాకులగూడెం–ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఏటూరు మలుపు వద్ద టాటా మ్యాజిక్, బైక్ ఎదురెదురుగా ఢీ కొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని కంతనపల్లి గొత్తికోయ గ్రామానికి చెందిన సోడి భీమయ్య ఏటూరు గ్రామానికి చెందిన రైతుకు మిరపకోతకు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఏటూరు మలుపు వద్ద ఏటూరునాగారం నుంచి వస్తున్న టాటా మ్యాజిక్‌ను ఢీ కొన్నాడు.ఈ క్రమంలో బైక్ పై ఉన్న భీమయ్య బలంగా కిందపడడంతో గాయాలయ్యాయి. 108లో చికిత్స నిమిత్తం ఏటూరునాగారం సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

పరామర్శ



వాజేడు : మండల పరిధిలోని గుడిసెల కాలనీలో ఆదివారం అనారోగ్యంతో పసికందు మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబాన్ని వైద్యులు మధుకర్, యోషిత తమ సిబ్బందితో వెళ్లి పరామర్శించారు. పసికందు మృతిపై వివరాలను సేకరించాలని జిల్లా వైద్యాధికారి గోపాలరావు ఆదేశాలను జారీ చేశారు. దీంతో అక్కడికి వెళ్లిన వారు పసికందు మృతికి గల కారణాలను తల్లి దండ్రులు బాలకృష్ణ, భారతి నుంచి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వెంకట రమణ, కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, నారాయణమ్మ, దేవి, శాంతకుమారి ఉన్నారు.

దళిత కుటుంబానికి న్యాయం చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు స్వామి


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వావిలాల స్వామి

వాజేడు : మండలంలోని అరుణాచలపురం గ్రామంలో 80 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దళితుల భూమిని కొందరు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వారికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వావిలాల స్వామి మాదిగ కోరారు. అరుణాచలపురం గ్రామానికి చెందిన చప్పిడి లాలయ్య ఇంటికి వెళ్లి వారి బంధువులతో పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాలయ్యకు సర్వే నంబర్ 21లో 8.60 ఎకరాల భూమి ఉందని ఆ భూమిని లాలయ్య, అతని వారసులు సాగు చేసుకుంటున్నా రన్నారు. అలాంటి భూమిని కొందరు తహసీల్దార్, ఆర్ఐ, భూమి సాగు చేసుకుంటున్న వారసులకు తెలియకుండా సర్వేయర్‌ను తీసుకొచ్చి భూమిని కొలవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితులపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. దళిత కుటుంబానికి రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని ఆయన తహసీల్దార్‌ను కోరారు.

గోవులను తరలిస్తున్న ముఠా అరెస్ట్

- పట్టుకున్న సీఐ, ఎస్సైలను సన్మానించిన బీజేపీ నాయకులు


సీఐ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


గోశాలకు తరలించిన పశువులు

ఏటూరునాగారం : రెండు రోజుల క్రితం అక్రమంగా గోవులను తరలిస్తున్న ముఠాను పట్టుకున్నందుకు స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్‌లను బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ గోవులను హిందువులు ఎంతో ఆరాధ్య దైవంగా పూజిస్తారన్నారు. అలాంటి మూగజీవాలను కొంతమంది ముఠాగా ఏర్పడి దూర ప్రాంత వ్యాపారస్తులకు విక్రయించడానికి తరలిస్తున్నారని అన్నారు. మూగజీవాలను తరలిస్తున్న వాహనాలను స్థానిక పోలీసులు పట్టుకొని గోశాలలకు తరలించి తిరిగి వాటికి ప్రాణంపోయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గందేపల్లి సత్యం, జిల్లా కౌన్సిలర్ నెంబర్ హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శులు ప్రణయ్, సంపత్, రాజశేఖర్, శ్రీను, రాకేష్, అంజిత్ పాల్గొన్నారు.

పశువులను పట్టుకున్న పోలీసులు

ఏటూరునాగారంలోని ఐటీడీఏ వద్ద సోమవారం ఉదయం పోలీసులు ఎస్సై తాజొద్దీన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఒక బొలెరో వాహనంలో 11 పశువులను అక్రమంగా ఏటూరునాగారం నుంచి హనుమకొండ వైపు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఎద్దులను ఒకదానిపై ఒకటి కట్టివేసి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పశువులకు మేత లేకుండా తరలించడంపై డ్రైవర్ మౌర్య శ్రీహరి, ఓనర్ ఇస్లావత్ బాబులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని రాంపూర్‌లోని గోశాలకు తరలించామని ఎస్సై తాజొద్దీన్ తెలిపారు.

'నల్లెల' సేవలను ప్రజలు మరిచిపోరు


కుమారస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సూర్య, రవిచందర్

ములుగు : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం నుంచి ములుగు జిల్లా సాధన ఉద్యమం వరకు ప్రజలతో మమేకమై నిలిచిన దివంగత నల్లెల కుమారస్వామి సేవలను ప్రజలు మరిచిపోరని రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి, మంత్రి ధనసరి సీతక్క తనయుడు ధనసరి సూర్య అన్నారు. డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి సోమవారం నల్లెల రెండో వర్ధంతికి ఆయన హాజరై మాట్లాడారు. పార్టీ కోసం, ప్రజల కోసం ఎంతో కష్టపడ్డారని అన్నారు. అలాంటి వ్యక్తిని పోగొట్టుకోవడం బాధాకరం అని అన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు, స్థానికులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుమారస్వామి కుమారుడు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్, కుటుంబాన్ని పరామర్శించారు. వారివెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా. పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మెన్ మర్రి రాజుయాదవ్, పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, తిరుపతి, తిరుపతిరెడ్డి, ఓంప్రకాశ్, రమేష్, అభినయ్, ప్రశాంత్ ఉన్నారు.

జాతీయ మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

మంగపేట: దేశవ్యాప్తంగా మిర్చి రైతులను ఆదుకునేందుకు జాతీయ మిర్చి బోర్డును ఏర్పాటు చేసి ఎండు మిర్చి క్వింటాకు రూ.20 వేల మద్దతు ధర ప్రకటించి రైతుల నుంచి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పది రోజుల నుంచి మిర్చి ధర భారీగా పతనం కావడంపై ఆయన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మిర్చి ధర పతనం కావడంపై జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో మిర్చి రైతుల సమస్యను తెలుసుకుని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్, స్పైసెస్ బోర్డు అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. మార్చిలో మిర్చి ధర పెరగవచ్చని కేంద్ర వాణిజ్య శాఖ అంచనా వేస్తోందన్నారు. ఎకరాకు రూ.3 లక్షల వరకు పెట్టుబడి ఖర్చు వస్తుందని మార్కెట్‌లో ప్రస్తుతం క్వింటా రూ.13 వేలు మాత్రమే ధర లభిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. సమస్యలను త్వరలోనే సీఎం, గవర్నర్, రాష్ట్ర, కేంద్ర మంత్రులను కలిసి వారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు సకాలంలో యూరియా అందించాలి


డీఏఓ సురేష్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం నేతలు

ములుగు రూరల్: యాసంగి సాగులో రైతులకు అవసరమయ్యే యూరియాను సకాలంలో అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా కన్వీనర్ ఎండీ.అమ్జద్‌పాషా అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగు అవుతున్న వరి, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరం కాగా కొరత కారణంగా రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో యాసంగి సాగులో సాగైన పంటకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని డి మాండ్ చేశారు. నాయకులు ముత్యాల రాజు, రాజమౌళి, సాంబయ్య, నటరాజ్ పాల్గొన్నారు.